# జీఎస్టీ తగ్గింపుపై రైతన్నల సంబురం.. నగరంలో ట్రాక్టర్ ర్యాలీ

**విశ్వంభర, అనంతపురం :** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు పై అనంతపురం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి అందర్నీ ఆకర్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో ఈ ప్రదర్శన సాగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పచ్చ కండువాలతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అత్యధికంగా ప్రయోజనాలు పొందుతున్నది వ్యవసాయ రంగం అన్నారు. ఈ ఐదారు రోజుల్లోనే వందల సంఖ్యలో ట్రా



క్టర్లు కొనుగోలు చేశారన్నారు. గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5శాతానికి తగ్గించడంతో రైతులు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో డ్రిప్పుపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. అందులో 2.5శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

వైసిపి పాలనలో ఒక ఎకరానికి కూడా డ్రిప్పు అందించిన పాపాన పోలేదన్నారు. గతంలో అనంతపురం జిల్లాని అంతా కరవు ప్రాంతం అనే వారని.. కానీ ఇప్పుడు హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేస్తే.. కేవలం వందరోజుల్లో కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులు పెంచారన్నారు. 3500 కోట్లు ఖర్చు చేసి.. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి కూడా నీరు తీసుకెళ్లారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని.. ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



## ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్

**విశ్వంభర, రాప్తాడు :** పేదలకు ఇల్లు నిర్మిస్తామని కోట్ల రూపాయల అవినీతి చేసింది కాకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శ చేస్తున్నాడంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐదేళ్లలో ఎందుకు ఇల్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి, గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్తూ వృద్ధులు, వికలాంగు లు, వితంతువులకు, పెన్షన్లు అందజేశారు .అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. పింఛన్లు ఇంటింటికి వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకే ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇస్తున్నారని ప్రజల సంతోషంగా చెబుతున్నారు అన్నారు. ఇంకా అర్హత ఉన్నవారికి అందరికీ పింఛన్ అందిస్తామన్నారు. గతంలో రేషన్ కార్డుల మీద జగన్ రెడ్డి ఫోటోలు వేసుకొని పబ్లిసిటీ చేసుకున్నారని అలాంటివి ఏమీ లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరుతో ఇస్తున్నట్టు చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం పై ప్రజల ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు . రాక్రిట్ సంస్థ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లల్లో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్లపాటు పేదల సొమ్ముని దోపిడీ చేసింది కాక, ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ,ఇల్లు కడతా అంటున్నారు అన్నారు. దీనికి తోడు నేలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను, నాయకులను, రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు, భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసులలో ఇరుక్కొని ఇబ్బందులు పడతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.



## రాప్తాడు విద్యుత్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

**విశ్వంభర, రాప్తాడు** : ఏఈ నిర్లక్ష్యం వల్ల మరణించినటువంటి వలస కార్మికుని ఎస్.కె బషీ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని,, ఏఈ ని డిస్మిస్ చేసి,, ఏఈ పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని కోరుతూ, రాప్తాడు విద్యుత్ కార్యాలయం దగ్గర సిఐటి యు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ.. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాప్తాడు మండలం హంపాపురము గ్రామం సబ్ స్టేషన్ పరిధిలోని ,11 కెవి లైన్ విద్యుత్ కాంట్రాక్టర్ అల్లు గోపాల్ నాయుడు, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల, చనిపోయిన వలస కార్మికుని ఎస్కే బసి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని 29 వ తేదీ సోమవారం నాడు ఎస్పీ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. చనిపోయిన వలస కార్మికునికి నష్టపరిహారం మీద చర్యలు తీసుకోకుండా, ఎస్పీ ఏఈ ని సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఉంది. జిల్లా అధికారులు వలస కార్మికునికి వెంటనే నష్టపరిహారం కాంట్రాక్టర్,, ఏఈ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టరు ను బ్లాక్లిస్టులో పెట్టి అరెస్టు చేయాలి. వారంలోపు ఏఈ ని డిస్మిస్ చేసి,, క్రిమినల్ కేసు నమోదు చేసి , కాంట్రాక్టర్,,, ఏఈ,ద్వారా నష్టపరిహారం ఇప్పంచని ఎడల తిరిగి SC ఆఫీసు వద్ద పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో వలస కార్మికునికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఉన్నాము. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ సిఐటియు మండల నాయకులు పోతులయ్య, బ్రహ్మయ్య ప్రతాపు లక్ష్మన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సొంతూరుకు సీఎం రేవంత్



**విశ్వంభర, కల్వకుర్తి :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత గ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి నేడు రానున్నారు. ఏటా విజయదశమి రోజు సొంత గ్రామంలో ఆయన గడుపుతారు. గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గ్రామానికి చేరుకుని అక్కడ విజయదశమి వేడుకలలో పాల్గొన్న అనంతరం సొంత నియోజకవర్గం కొడంగలికి బయలుదేరి వెళ్తారని స్థానిక నాయకులు తెలిపారు. సొంత గ్రామానికి సీఎం వస్తుండడంతో గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

## చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 30 కుటుంబాలకు

### నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే



**విశ్వంభర, కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో పేద కుటుంబాలు చిరు వ్యాపారం చేసుకునేవారు. ఆ ప్రాంతంలో అండర్ డ్రైనేజ్ పనులు చేసుకుంటాడంతో ఆ చిరు వ్యాపారులకు వ్యాపారాలు తగ్గాయని గమనించిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు 30 చిరు వ్యాపారుల పేద కుటుంబాలకు విజ యదశమి పండుగ సందర్భంగా వారికి బుధవారం నెలకు సరిపోయే నిత్యవసర సరుకులు ప్రజా వేదిక వద్ద స్థానిక నాయకులతో కలిసి నిత్యవసర సరుకులు అందజేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు.

## జిల్లా కలెక్టర్ సార్, ఎస్పీ సార్ మాకు న్యాయం చేయండి

○ అల్లే కొండారెడ్డి

**విశ్వంభర, తాడిపత్రి** : అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం బ్రాహ్మణపల్లి గ్రామం లో నివాసం ఉంటున్న రైతు అల్లే కొండారెడ్డి సన్నాఫ్ పెద్దఓబిరెడ్డి వ్యవసాయ పొలం నాలుగు ఎకరాలు సర్వే నెంబర్ 483 సీ, ఈ 4 ఎకరాలు రైతు కొండా రెడ్డి రవి శంకర్ రెడ్డికి అను వ్యక్తి గుత్తకు ఇవ్వగా రవి శంకర్ రెడ్డి ఈ పొలాన్ని దున్ని దుక్కి వేరుశనగ పంట వేసుకునుటకు సిద్ధం చేయగా. ఈ సమయంలో ఎలక్ట్రికల్ పవర్ గ్రిడ్ కాంట్రాక్టర్ బాధిత రైతు కొండారెడ్డి అనుమతి లేకుండా అనధికారంగా పొలంలో నుంచి బాధితులతో సంప్రదించకుండా ఎలక్ట్రికల్ టవర్ మెటీరియల్స్ అన్ని వాహనాలు ద్వారా బాధిత రైతు పొలంలో దింపించడం అలాగే వాహనాలు పోవడం వలన బాధిత రైతు పొలంలో వాటర్ పైపులైన్ మొత్తం డ్యామేజై పొలం





గుంతలమయమవడం వలన వ్యవసాయం చేయుటకు అనుకూలంగా లేకపోవడంతో మళ్లీ బాధిత రైతు వ్యవసాయం చేసుకొనుటకు చాలా డబ్బు ఖర్చు వచ్చిందంటూ వాపోయాడు. అందువల్ల బాధిత రైతు పవర్ గ్రిడ్ కాంట్రాక్టర్ ని నష్టపరిహారం కట్టించమని అడిగిన కానీ వారు ఏ విధమైన నష్టపరిహారం కట్టించకుండా టవర్ పనులు చేస్తుండడంతో అందువలన బాధిత రైతు పనులు జరక్కుండా అడ్డుకోవడం వల్ల కాంట్రాక్టర్ తాడపత్రి రూరల్ సిఐతో తన మీద ఒత్తిడి తీసుకొస్తూ కానీ మేము ఇచ్చిన కంప్లైంట్ మాత్రం తాడిపత్రి పోలీసులు తీసుకోవడం లేదు కాంట్రాక్టర్ ఇచ్చిన కంప్లైంట్ పై మాకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అందువల్ల ఎక్కడికి వెళ్ళినా మాకు న్యాయం జరగడం లేదంటూ మీడియాని ఆశ్రయిస్తున్నామని దయచేసి జిల్లా ఎస్పీ జిల్లా కానీ జిల్లా కలెక్టర్ కానీ న్యాయం చేయవలసిందిగా కోరుతూ అలాగే ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా కోరాడు.

### ఐదేళ్లలో వైసీపీ నాయకులు ఏఒక్క గ్రామంలో కూడా

## పర్యటించి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవు

○ ఎమ్మెల్యే అమిలినేని

**విశ్వంభర, కళ్యాణదుర్గం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయి అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అందుకు ముఖ్య కారకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు.. నేడు అనంతపురం జిల్లా శెట్టూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లు పంపిణీలో టీడీపీ నాయకులు, గ్రామస్థులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని కి గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. అంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి పూ



లమాలలు వేసి అక్కడే ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క రోజు కూడా ఏ గ్రామంలో కూడా పర్యటించి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని ఏ గ్రామంలో చూసిన సమస్యలు తిష్ట వేసుకున్నాయని నేడు వాటిని తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు.గ్రామంలో ఆగిపోయిన అంబెద్కర్ విగ్రహం కోసం స్వంత నిధులు 50 వేల రూపాయలు అందజేశారు. చర్చి నిర్మాణం కోసం 25 వేల రూపాయలు స్వంత నిధులు అందించారు.మసీదులో ముస్లిం సోదరులు ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరగా తప్పకుండా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నీటి సమస్యను పరిష్కరించిన మాజీ కౌన్సిలర్ మీర్ తాహిర్ అలీ



**విశ్వంభర, పరిగి :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో కాలనీకి సరఫరా చేసే బోరు వైరింగ్ కాలిపోవడంతో 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ బుధవారం మరమ్మత్తులు చేయించారు. కాలనీలో నీటి సరఫరా చేసే బోరు చెడిపోవడంతో కాలినివాసులు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కి తెలియజేయడంతో దసరా పండుగ ముందు నీటి సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు అవుతుందని తెలిసి తాహేర్ అలీ మున్సిపల్ సిబ్బంది అహ్మద్, రాజు సాయిలు తో కలిసి దగ్గరుండి బోరు మోటర్ కాలిన వైరింగ్ రిపేరు చేయించి బోరు మరల నీటి సరఫరా చేసే విధంగా చేశారు. దసరా పండుగ సమయానికి బోరు మీటర్ బోరు మోటరు మరమ్మత్తు చేయించినందుకు కాలనీవాసులు మీర్ తాహేర్ కి తమ సంతోషం వ్యక్తం చేశారు.

## అనాధ బాలుడిని ఆదరించిన కొత్తచెరువు పోలీస్ ఇన్స్పెక్టర్

**విశ్వంభర, కొత్తచెరువు :** కొత్తచెరువు పోలీస్ ఇన్స్పెక్టర్ జి.మారుతి శంకర్ రాత్రిపూట గస్తీ తిరుగుతుండగా కొత్త చెరువుగ్రామం లోని నెహ్రూ సర్కిల్ వద్ద ఒక బాలుడు ఎనుముల రాజశేఖర్, వయస్సు 12 సంవత్సరాలు,తండ్రి లేట్ అంజి, ధర్మవరం రోడ్డు, నాగిరెడ్డిపల్లి క్వార్టర్స్, కొత్తచెరువు గ్రామం మరియు మండలం ఈ పిల్లవాడు తల్లితండ్రులు చనిపోయి అనాధగా ఉండి అతని చూసుకునేవారు లేక దురాలవాట్లకు బానిసై మత్తు పదార్థాలు వాడుతున్నంగా ఇన్స్పెక్టర్ తన స్వాధీనంలోకి తీసుకొని ఆ అనాధని ఒక మంచి మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో మంచి చదువులు కల్పించాలని ఉద్దేశంతో ఈరోజు ఆ పిల్లవాడిని చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్, అనంతపురం వారి ద్వారా కడపలోని అనాధ శరణాలయం చదువుకునే నిమిత్తం తన సిబ్బంది ద్వారా అక్కడి పంపినారు.



## మూసీ వరద బాధితులకు చేయూత

**విశ్వంభర, హైదరాబాద్ :** అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్, ఎమ్మార్వో అన్వర్ హుస్సేన్ తో కలిసి గోల్నాక డివిజన్ అంబేద్కర్ నగర్‌లో వరద బాధిత కుటుంబాలను పరామర్శించి, బియ్యం, నిత్యా వసర సరుకులు పంపిణీ చేశారు.



కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.
- విశ్వంభర, కళ్యాణదుర్గం



# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మాజీ మంత్రి

**విశ్వంభర, బుక్కపట్నం :** కూటమి ప్రభుత్వం చంద్రన్న పాలనలో పల్లెల్లో దసరా కంటే ఒక్కరోజు ముందే పెన్షన్ల పండగ సంబరాలు అంబరాలంటాయి. ప్రభుత్వ అధ్యర్యంలో పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలోను పేద ప్రజల మోహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం ఏర్పడిందని తొమ్మిది రోజులు దసరా శరన్నవరాత్రులు జరుపుకున్న రాష్ట్ర ప్రజలు నేడు పెన్షన్ పండుగ పండుగలతో పల్లెల్లో ప్రజలు సంబరాల్లో మునిగి తడిసి ముద్దయ్యారు. ఏపీలోని జనం సాహూ చంద్రన్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం లోని కృష్ణాపురం, యదా లంకపల్లి, మారాలా, పాందుర్తి, అగ్రహారం గ్రామాల్లో టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పించవు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పదన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మోహాల్లో చిరునవ్వులు చిందించాలని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజలకు సంక్షేమం పథకాలు అందజేయడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని. గత ప్రభుత్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది. లేదన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లర్లను తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాది పథకం ద్వారా రాష్ట్రంలో రూ.4500 కోట్లతో 3వేల కిమీ పైగా సిసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్ రెడ్డి, మండల



ఎంపీడీవో శ్రీనివాసులు, సీనియర్ నాయకులు గంగాధర్, సింగల్ విండో చైర్మన్ అప్ప స్వామి, పాందుర్తి సర్పంచ్ కృష్ణమూర్తి, కూటమి పార్టీల నాయకులు కార్య కర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.